RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 272 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్: సి యం శ్రీనివాస్

బుధవారం 5 జూన్ 2024


# సైకిల్ సునామీలో

## కొట్టుకుపోయిన ఫ్యాన్..



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 04: ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అఖండ విజయం సాధించింది. అధికారంలో ఉన్న వైసీపీని కోలుకోలేని విధంగా చావుదెబ్బ కొట్టింది. మొత్తం 175 అసెంబ్లీ సీట్లకు గాను టీడీపీ 136, జనసేన 21, బీజేపీ 8 సీట్లలో గెలుపొందాయి. 175 సీట్లకు 175 సీట్లు ఎందుకు గెలవం? అన్న వైసీపీ.. మిగిలిన 10 సీట్లతో సరిపెట్టుకున్నది. అందరికీ అన్నీ చేసినా ఎందుకు ఇలా అయ్యిందోనంటూ నిట్టూర్చిన జగన్.. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. భారీ మెజార్టీతో గెలిచిన కూటమి తరఫున ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఈ నెల 9వ తేదీన అమరావతిలో ప్రమాణం స్వీకరించనున్నారు. పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగా నాలుగోసారి, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో రెండోసారి ఆయన ముఖ్యమంత్రి అవుతున్నారు. కూటమి 165 సీట్లలో విజయాన్ని కైవసం చేసుకోవడం చూస్తే ఆంధ్రులు పాలక పార్టీపై ఏ స్థాయిలో ఆగ్రహంతో ఉన్నారో తెలిసిపోతున్నది. ఇంత ఘోరంగా ఓటర్ల చేతిలో చెంప దెబ్బలు తింటామని అధికార వైసీపీ కలలో కూడా ఊహించి ఉండకపోవచ్చు. వైసీపీ ఘోర పరాభవానికి ప్రధాన కారణాలు అనేకం ఉన్నాయి. రాష్ట్ర సచివాలయం నుంచి పాలన చేయకుండా తాడేపల్లి ప్యాలెస్ నుంచి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అధికారం చెలాయించడం, మూడు రాజధానులు చేస్తున్నామని చెప్పి అమలు చేయకుండా తాత్సారం చేయడం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టులో అనామకులు సంతకం చేసినా భూమి హక్కులు బదలాయింపు ప్రక్రియ పూర్తి, మాజీ ఎంపి వైఎస్. వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రత్యక్ష సంబంధాలున్నాయని ఆరోపణలు ఎదుర్కోవడం, నిండు అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు భార్య భువనేశ్వరి శీలాన్ని వైసీపీ సభ్యులు శంకించడం, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అడుగుజాడల్లో నడవడం, వివేకానంద రెడ్డి హత్య విషయంలో జగన్, ఆయన సతీమణి భారతీ, ఎంపి అవినాష్ రెడ్డిని చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీత సూటిగా విమర్శించడం, ఊరు పేరు లేని కంపెనీల మద్యం బ్రాండ్ల విక్రయం, కాపు రిజర్వేషన్లు%౸% వైసిపి ఘోర పరాజయానికి కారణంగా చెప్పుకోవాల్సి ఉంటుంది. ఇన్ని తప్పిదాలపై ఆలోచన లేకుండా, సమీక్షించుకోకుండా జగన్ 'నేను' అనే పూర్తి అహంభావంతో ప్రజలకు ఉచితాలను అందించాను, గెలుస్తాననే ధీమాలో ఉండిపోయారు. అభివృద్ధి కార్యక్రమాలను వెచ్చించాల్సిన సొమ్మును కూడా పుట్నాలు, బొంగు పేలాల మాదిరి పంచేసి ఓటర్లను తన వైపునకు తిప్పుకోవాలని చేసిన ప్రయత్నాలకు చావుదెబ్బ కొట్టారు. ఇప్పట్లో వైసీపీ పుంజుకుని పునర్వైభవం సాధించడం, చంద్రబాబు నాయుడు ఆ పార్టీని బతకనిస్తాడని అనుకోవడం అసాధ్యమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మిగతా 2లో






4లో

## చాణిక్యుని వ్యూహంతో

### విజయం సాధించిన చంద్రబాబు..!

## శిశుపాలుని వలె జగన్ ఓటమికి వంద కారణాలు..!



మిగతా 4లో

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 04: ఆధికారం ఉంది కదా అని తప్పులు చేస్తే.. ఒప్పుకోరు ఇక్కడ ! జనాలు అన్నీ గమనిస్తున్నారు జాగ్రత్త. నాయకుడనే వాడు పక్కవాడి తీరుపై ఓ కన్నేయాలి.. ఆ తప్పులను ఆపాలి.లేదంటే మొదటికే మోసం వస్తుంది. జగన్ విషయంలో జరిగింది అదే. వైసీపీ ఓటమికి కారణం అయింది కూడా అదే! డయల్‌న్యూస్ ముందు నుంచి చెప్తోంది అదే. జగన్ పది తప్పులు అంటూ.. జనాలకు, రాజకీయానికి పరిచయం చేసే తప్పు చేసింది. ఆ తప్పులే వైసీపీని ఇప్పుడు అధికారానికి దూరం చేశాయ్. జగన్ చేసిన తప్పుల్లో అతి ప్రమాదకరమైనది.. ఇప్పుడీ పరిస్థితి కారణం అయింది. పగప్రతీకారాల మీద దృష్టిపెట్టడం.సోనియా, చంద్రబాబే తనను జైలుకు పంపించారనే కసితో రగిలిపోయే జగన్.. 2019లో అధికారంలోకి రాగానే వేట స్టార్ట్ చేశారు. ముందు ప్రజావేదికను కూల్చేశారు.. ఆ తర్వాత అమరావతిలో నిర్మాణాలు ఆపేశారు. చంద్రబాబును ఇంటి నుంచి గెంటేసినంత పనిచేసారు. చంద్రబాబు హయాంలోని పనుల టెండర్లను రీకాల్ చేశారు. ఇక టీడీపీ నేతల్లో ఒక్కొక్కరిపై విడిగా ప్రతీకార దాడులు చేశారు. గొట్టిపాటి రవికి చెందిన మైన్స్ మొత్తం క్లోజ్ చేయించారు. డైరీ అక్రమాల పేరుతో ధూళిపాల నరేంద్రను లోపలేశారు. అశోక గజపతి రాజు లాంటి వాడిని కూడా వదిలిపెట్టలేదు. అయ్యన్నను అయితే ఓ ఆట ఆడుకున్నారు. రాష్ట్రంలో చిన్న పెద్ద టీడీపీ నాయకుల్ని మొత్తం మీద ఒక వంద మందిని అరెస్ట్ చేసి లోపల వేశారు. అచ్చెన్నాయుడును అరెస్ట్ చేశారు. నారాయణ విద్యాసంస్థలను దాదాపు మూసేసే పరిస్థితి తీసుకొచ్చారు. సరిగ్గా ఎన్నకల ముందు.. చంద్రబాబును అరెస్ట్ చేసి%౸% 52రోజులు జైల్లో పెట్టారు.

## ఏపీలో కేకపుట్టించిన

# కేకే సర్వే..!




ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 04: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి 161 సీట్లు వస్తాయని కేకే సర్వే అంచనా వేసింది. ఇక ఈ సర్వే చూసి అటు వైసీపీ నాయకులు.. అసలు ఈ సర్వే ఎక్కడిది.? ఎవరు నమ్మలేరని.? అని అంటూ విమర్శలు గుప్పించారు. కానీ ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చూస్తే.. ఆ సర్వే అంచనాలు నిజమయ్యాయని చెప్పొచ్చు. ప్రస్తుతం గెలుపొందిన స్థానాలను బట్టి వైసీపీ 10 ఉండగా.. కూటమి 165 స్థానాల్లో ఆధిక్యతను చూపిస్తోంది. దీంతో ప్రస్తుతం ఆయన గురించే సోషల్ మీడియాలో తెగ చర్చ జరుగుతోంది. 'ఎవరు బ్రో నువ్వు ఇంత టాలెంటెడ్‌గా ఉన్నావు..' అంటూ కామెంట్స్ రూపంలో తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు నెటిజన్లు. కొందరు వైసీపీ వస్తుందని అంచనా వేస్తుంటే.. ఇంకొందరు టీడీపీ కూటమి వస్తుందని అంచనా వేశారు. కానీ కేకే సర్వే ఒక్కడే ఏపీలో కూటమి సునామీని ఊహించారని పొగడ్తలతో ముంచెత్తారు.

### కేకే సర్వే అంచనా ఇదే..

టీడీపీకి 144 స్థానాలలో 133 స్థానాలు కైవసం చేసుకుంటుందని తెలపగా కౌంటింగ్ పూర్తయ్యేనాటికి 137 స్థానాలలో టిడిపి విజయం సాధించింది. అలాగే జనసేన 21 స్థానాల్లో 21 స్థానాల్లో విజయం సాధిస్తుందని అంచనా వేయగా 21 స్థానాలలో జనసేన విజయకేతనం ఎగురవేసింది. పది స్థానాలకు గానూ ఏడు స్థానాలు బీజేపీ గెలుపొందుతుందని కేకే సర్వే అంచనా వేయగా ఎనిమిది స్థానాలలో బిజెపి తన సత్తాను చాటుకున్నది . అటు వైసీపీ 175 స్థానాలలో కేవలం 14 సీట్లు మాత్రమే పరిమితమవుతుందని అంచనా వేయగా 10 స్థానాలతో సరిపెట్టుకున్నది. తాజాగా ట్రెండ్స్ చూస్తే.. వైసీపీ10 స్థానాల్లో, టీడీపీ 137 స్థానాల్లో, బీజేపీ 8 స్థానాల్లో, జనసేన 21 స్థానాల్లో విజయం సాధించాయి. దీన్ని బట్టి.. అటు.. ఇటుగా కేకే సర్వే మొత్తానికి కచ్చితమైన ఎగ్జిట్ పోల్స్ చెప్పి.. అందరినీ ఆశ్చర్యానికి గురి చేసిందని చెప్పాలి.

## ఓటమిని అంగీకరించిన మంత్రి రోజా.



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 04: ఏపీలో వన్‌సైడెడ్‌గా కూటమి అభ్యర్థులు విక్టరీ దిశగా దూసుకుపోతున్నారు. దాదాపుగా అన్ని జిల్లాల్లోనూ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి క్లీన్ స్వీప్ దిశగా వెళ్తోంది. ఇదిలా ఉంటే.. వైసీపీ మంత్రులు పోటీ చేస్తోన్న నియోజకవర్గాల్లో.. ఆ పార్టీకి పరాభవం ఎదురైంది.అందరు మంత్రులు ఓటమికి అంచు దూరంలో ఉన్నారు. ఇక నగరిలో మంత్రి ఆర్‌కే రోజా తన సమీప టీడీపీ అభ్యర్థి గాలి భానుప్రకాశ్‌పై 5333 ఓట్ల తేడాతో రెండో స్థానానికి పరిమితమైంది. టీడీపీ అభ్యర్థి ముందంజలో ఉండగా.. రోజా ఓటమి దిశగా పయనిస్తున్నట్టు ట్రెండ్స్ చెబుతున్నాయి. ఈ తరుణంలో రోజా తన ఓటమిని అంగీకరిస్తూ.. ఎక్స్ వేదికగా ఫలితాలపై ఆసక్తికర ట్వీట్ చేశారు.చిరునవ్వులు చిందిస్తున్న తన ఫోటోను పంచుకుంటూ.. 'భయాన్ని విశ్వాసంగా%౸% ఎదురు దెబ్బలను మెట్లుగా.. మన్నింపులను నిర్ణయాలుగా.. తప్పులను పాఠంగా నేర్చుకుని, మార్చుకునే వాళ్లే శక్తిమంతమైన వ్యక్తులుగా మారతారు' అంటూ ఆ ఫోటోకి క్యాప్షన్ ఇచ్చారు. కాగా, ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# హ్యాట్రిక్ సాధించిన బాలకృష్ణ..!




ఆంధ్ర ప్రగతి హిందూపురం జూన్ 04: ఏన్నికల ఫలితాలు ఏకపక్షం అయ్యాయి. కూటమి సునామీ వేగంతో దూసుకుపోతోంది. చాలా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఈ క్రమంలో హిందూపూర్‌లో బాలకృష్ణ ముందు వరుసలో ఉన్నారు.హ్యాట్రిక్ కొట్టబోతున్నారని చెప్పుకోవచ్చు. హిందూపురం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ 7613 ఓట్ల ఆధిక్యతతో ఉన్నారు. 1982లో టీడీపీని స్థాపించినప్పటి నుంచి బాలకృష్ణ ప్రతి ఎన్నికలలో ఎన్టీఆర్, చంద్రబాబు కోసం ప్రచారం చేశాడు. 2014 వరకు ఎన్నికల బరిలోకి దిగలేదు. మొదటిసారిగా 2014 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి, హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ స్థానం నుంచి 16,196 ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు.

2019లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా హిందూపురం పోటి చేసిన బాలకృష్ణ 18,028 ఓట్ల ఆధిక్యంతో వరుసగా విజయం సాధించాడు. అనంతపురం జిల్లాలోని హిందూపురం నియోజకవర్గం 1983లో టీడీపీ పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీకి కంచుకోటగా ఉంది. ఇది ఒకప్పుడు అతని తండ్రి, తర్వాత తన అన్నయ్య నందమూరి హరికృష్ణ ఇదే స్థానం నుంచి ప్రాతినిధ్యం వహించారు. హిందూపురం నియోజకవర్గంలో నందమూరి కుటుంబం నుంచి రాష్ట్ర అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న మూడో వ్యక్తి బాలకృష్ణ. నందమూరి బాలకృష్ణ 1960 జూన్ 10న మద్రాసులో ఎన్టీఆర్, బసవతారకం దంపతులకు జన్మించాడు. ఆ సమయంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ మద్రాసులో ఉండడంతో బాలయ్య బాబు బాల్యమంతా మద్రాసులో గడిచింది. ఆ తర్వాత తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కి మారింది. దీంతో హైదరాబాద్‌కి మకాం మార్చి నిజాం కళాశాల నుంచి వాణిజ్యశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీని పొందాడు. 1982లో 22 ఏళ్ల వయసులో వసుంధరా దేవిని బాలకృష్ణ పెళ్లి చేసుకున్నాడు.

బాలకృష్ణ తన తండ్రి ఎన్‌టి రామారావు దర్శకత్వం వహించిన తాతమ్మ కలలో బాలనటుడిగా తొలిసారిగా నటించారు . దాన వీర శూర కర్ణ (1977), శ్రీ మద్విరాట పర్వం (1979), అక్బర్ సలీం అనార్కలి (1979) మరియు శ్రీ తిరుపతి వేంకటేశ్వర కళ్యాణం (1979) తో సహా తన తండ్రి దర్శకత్వం వహించిన అనేక చిత్రాలలో అతను నటించాడు. 16 సంవత్సరాల వయస్సులో, అతను అన్నదమ్ముల అనుబంధం (1975) అనే చిత్రంలో నటించాడు. ప్రస్తుతం తెలుగు సినీ ఇండస్ట్రీలోనే ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ కొట్టి తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నాడు.

# సైకిల్ సునామీలో కొట్టుకుపోయిన ఫ్యాన్..!

*(మొదటి పేజి తరువాయి)*

ప్రతిపక్ష నాయకుడిగా జగన్ మోహన్ రెడ్డి అమరావతి రాజధానికి మద్దతు పలికి, ముఖ్యమంత్రి కాగానే మాట మార్చి, మూడు రాజధానులంటూ చెప్పడం మొదలు పెట్టారు. అమరావతిలో అసెంబ్లీ, కౌన్సిల్, విశాఖపట్నంలో సచివాలయం, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, కర్నూలు న్యాయ రాజధాని అంటూ జగన్‌తోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు ఊదరగొట్టారు. ఇందులో ఏదీ కార్యరూపం సాధించకపోవడం జగన్ తొలి వైఫల్యంగా చెప్పుకోవాలి. రాజధాని అనేది లేకుండా చేసిన జగన్‌పై రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలు కూడా ఆగ్రహంతో రగిలిపోయారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు రాజధాని ఉండగా, ఆంధ్రకు లేకపోవడం ఓటర్లను ఆలోచింపచేసిందనే చెప్పాలి. ఆంధ్రలో భూముల హక్కుల బదలాయింపుపై వివాదాస్పదమైన చట్టం జగన్ తీసుకువచ్చారు. తెలంగాణలో కేసీఆర్ ధరణి తీసుకువచ్చిన విధంగా, ఆంధ్రలో ల్యాండ్ టైటిలింగ్ యాక్టును తెచ్చారు. ప్రభుత్వ అధికారితో సంబంధం లేకుండా, ప్రభుత్వం నియమించిన వ్యక్తి ఎవరైనా సరే భూముల హక్కలను ఒకరి నుంచి మరొకరికి బదలాయించే అధికారాన్ని ఈ చట్టం ద్వారా ప్రవేశపెట్టారని ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున ప్రచారం చేశాయి. ఈ చట్టం మూలంగా జగన్ అపఖ్యాతి పాలయ్యారు.

మాజీ ఎంపీ వైఎస్.వివేకానంద రెడ్డి దారుణ హత్య కేసులో జగన్ మోహన్ రెడ్డితో పాటు ఆయన భార్య భారతి, ఎంపీ అవినాష్ రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసును సీబీఐ విచారిస్తున్నది. ప్రత్యక్ష భాగస్వామ్యం ఉందంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డిని జగన్, భారతి కాపాడుతున్నారని, అరెస్టు కాకుండా చక్రం తిప్పుతున్నారని ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ఊరూ వాడా తిరిగి ప్రచారం చేశారు. వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీత ఈ కేసులో ప్రత్యక్షంగా పోరాడుతున్నారు. ఏపీ హైకోర్టులో కాకుండా తెలంగాణ హైకోర్టులో హత్య కేసుపై విచారించాలని సునీత పోరాడి విజయం సాధించారు. ఈ హత్యతో వైఎస్ కుటుంబం రెండుగా విడిపోయింది. తల్లి విజయమ్మ కూడా జగన్‌కు దూరమయ్యారు. ఎన్నికల సమయంలో విదేశాలకు వెళ్లిపోయారు. వివేకానంద రెడ్డి హత్యలో సంబంధం ఉందంటూ జగన్, భారతి వైపు షర్మిల, సునీతలు వేలెత్తి చూపడంలో సఫలీకృతులయ్యారు. అక్కా చెల్లెల్లు కలిసి జగన్ నైతికతకు మసకబారేలా ప్రచారం చేసి, ప్రజల ముందు దోషిగా నిలబడేలా చేశారని ఈ ఫలితాలు తేల్చి చెబుతున్నాయి.

మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు ఎన్ చంద్రబాబు నాయుడు భార్య భువనేశ్వరి శీలంపై వైసీపీ సభ్యులు నిందలు వేయడం చూసి ఆంధ్ర ప్రజలు చూసి విస్తుపోయారు. చట్ట సభలో ఇలాంటి నిందలు వేయడం కూడా ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. ఇది వైసీపీ నేతల పట్ల తీవ్ర వ్యతిరేకతను పెంచింది. ఈ విషయంలో కూడా జగన్ నిలువరించకుండా, పరోక్షంగా విమర్శించేవారిని ప్రోత్సహించారనేది ఓటర్లు గమనించి ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పారు. తన తల్లిని అవమానించిన వారికి తగిన శిక్ష తప్పదని, చంద్రబాబు వదిలేసినా, తాను వదిలే ప్రసక్తి లేదని లోకేశ్ శపథం చేశారు.


దేశంలో ఊరూ పేరు లేని మద్యం బ్రాండ్లు ఏ రాష్ట్రంలో అమ్ముతున్నారు? అంటే అది ఆంధ్ర రాష్ట్రం మాత్రమే. ఆన్ లైన్ పేమెంట్లు లేకుండా నగదు ఇచ్చిన వారికే మద్యం బాటిళ్లు విక్రయించారు. నకిలీ మద్యం విక్రయించి జగన్ వేలాది కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నాడని, ఆఖరికి మద్యంప్రియుల జీవితాలతో ఆడుకుంటున్నాడని చంద్రబాబు పలు సభల్లో విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే పాత మద్యం బ్రాండ్లను తీసుకువస్తామని హామీ ఇచ్చారు. రోల్ మోడల్, క్లాసిక్ బ్లూ, ఓల్డ్ టైమర్, హెచ్డి, బూమ్, రాయల్ గ్రీన్, గ్రీన్ ఛాలెంజ్, ఓల్డ్ షెఫ్, ఆంధ్రా ఛాయిస్ ప్యూర్ వంటి పేర్లతో నాసిరకం మద్యం విక్రయించారు. ఇది కూడా ఓటమికి ఒక కారణంగా చెప్పుకోవాలి.తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు అడుగుజాడల్లో నడవడం కూడా ఆంధ్రులకు ఏమాత్రం రుచించలేదు. ఎర్రవల్లి ఫాం హౌస్ నుంచి కెసిఆర్ గడీల పాలన సాగించి, సచివాలయానికి రాలేదు. ఆయన మాదిరి జగన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ నుంచి పాలన సాగించి.. ప్రజలకు దూరమయ్యారనే అపఖ్యాతి పొందారు. నేను ఉచితాలను ఇస్తున్నాను, గడప వద్దే సేవలు అందిస్తున్నప్పుడు, ప్రజలను కలవాల్సిన అవసరం ఏముందనే అహంభావంతో జగన్ వ్యవహరిస్తున్నారని ప్రతిపక్షాలు దుమ్మెత్తిపోశాయి. జగన్‌ను కలవాలంటే ముందుగా సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని కలవాలి. ఆయన ఓకే అంటే తప్ప మంత్రులు, ఎమ్మెల్యేలకు జగన్ దర్శనం లభించేది కాదనే అభిప్రాయాలు కూడా జనంలోకి బలంగా వెళ్లాయి.

సాధారణంగా ఆంధ్రలో కాపు కులం వాళ్లు కాంగ్రెస్ వైపు ఉంటారు. ఆ తరువాత జగన్ వైపు మొగ్గారు. చంద్రబాబు సిఎం గా ఉన్న సయంలో ఈబిసి కోటాలో కాపులకు ప్రత్యేక కోటా కల్పించినప్పటీ వారు సంతృప్తి చెందలేదు. కాపులను మోసం చేస్తున్నారని ఆ కుల నాయకులు రైల్ రోకో నిర్వహించి విధ్వంసం సృష్టించడం తెలిసింది. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో జగన్ అధికారంలోకి వచ్చినప్పటికీ కాపు రిజర్వేషన్ల విషయంలో చర్యలు తీసుకోకుండా మోసం చేశారనే కాపు కులస్తులు గ్రహించారు. నటుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి, బిజెపితో జతకట్టడంతో కాపులు విభేధాలను పక్కనబెట్టి కూటమికి జైకొట్టారు. దీంతో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వైసిపి పూర్తిగా తూడిచిపెట్టుకుపోయింది. కాపులు ఏకమై కూటమి అభ్యర్థులకు జైకొట్టి జగన్ కు షాకిచ్చారు.

కృష్ణా, గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విజయనగరం, శ్రీకాకుళం, అనంతపురం, నెల్లూరు జిల్లాల్లో వైసిపి అభ్యర్థులు అసలు ఖాతానే తెరవలేదు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఈ 8 జిల్లాల (16 కొత్త జిల్లాలు) నుంచి వైసిపి ఊహించని విధంగా ఎంపి, ఎమ్మెల్యే సీట్లను గెలుపొందింది. అయితే ఈ ఎన్నికల ఫలితాల్లో ఒక్కటంటే ఒక్క ఎమ్మెల్యే సీటును కూడా సాధించకుండా చతికిలపడింది. మాజీ సిఎం కెసిఆర్ అడుగుజాడల్లో నడిచిన జగన్ తన రాష్ట్రంలో 13 జిల్లాలను పునర్విభజన చేశారు. అయినప్పటికీ ప్రజలు ఆదరించకపోగా గుడ్ బై చెప్పారు.తన ఐదేళ్ల పాలనలో సుమారు మూడు లక్షల కోట్లను ఉచితాల పేరుతో పంపిణీ చేశానని జగన్ ప్రతి సభలో ఊదరగొట్టారు. ఇందుకోసం ప్రభుత్వ ఆస్తులను కూడా తనఖాపెట్టి ఇబ్బడి ముబ్బడి గా అప్పులు చేశారు. సాధారణంగా అప్పులు అభివృద్ధి, ప్రభుత్వ ఉద్యోగుల జీతాల కోసం తీసుకుంటారు. కానీ.. జగన్ రెడ్డి సంక్షేమ పథకాల కోసం రుణాలు తీసుకుని రాజకీయాల్లో కొత్త బాట వేశారు. ఉచితాలను తీసుకున్న జనం ఈ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో మద్ధతు పలకలేదనేది తెలుస్తోంది. ఉచితాలపై ఆగ్రహంతో ఉన్న కార్మికులు, కర్షకులు, నిరుద్యోగులు, ఉద్యోగులు కూటమి అభ్యర్థులకు జై కొట్టి జగన్ పార్టీని ఇంటికి సాగనంపారు.

ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైఎస్.జగన్ మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, అక్కచెల్లెమ్మలకు, అవ్వాతాతలకు మంచి చేసినా ఏమైందో తెలియట్లేదని అన్నారు. ఎన్నికల ప్రచారంలో చెప్పినట్లుగానే ఎన్నడూ చూడని విధంగా.. చేయని విధంగా మంచి చేశానని మళ్లీ అదే చెప్పారు. సంక్షేమ పథకాలన్నీ అమలు చేసి కోట్ల మంది లబ్ధి చేకూర్చినా తనకు ఓట్లు పడలేదని నిట్టూర్చారు.

# కంచుకోటలో కుప్పకూలిన వైసిపి..?



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 04: జగన్ సీఎం కావాలని గత రెండు ఎన్నికల్లో కూడా ఆయనకు అండగా నిలిచి వైసీపీకి కంచు కోటలా మారిన రాయలసీమ 2024 నాటికి మాత్రం వైసీపీకి భారీ షాక్ ఇచ్చేసి కుప్పకూలిపోయేలా చేసింది.ఎక్కడైతే అద్భుతమైన విజయాలను వైసీపీ మూటకట్టుకుందో ఆ రాయలసీమ నేల మీదనే ఇపుడు వైసీపీ చతికిలపడే పరిస్థితి వచ్చింది.రాయలసీమలో 2019 ఎన్నికల్లో వైసీపీ మొత్తం నాలుగు జిల్లాలలో ఉన్న 52 సీట్లకు గానూ కేవలం 3 సీట్లు తప్ప అన్నింటినీ కూడా గెలుచుకుంది. కానీ ఈసారి బొమ్మ తిరగబడుతోంది అని పూర్తిగా అర్ధం అవుతోంది. రాయలసీమలో ఎప్పుడూ లేని విధంగా ఇంకా చెప్పాలంటే గత పాతికేళ్లలో ఎన్నడూ చూడని విధంగా టీడీపీ కూటమి ఏకంగా నలభై సీట్లకు పై దాటి గెలుచుకునే అవకాశాలు చాలా స్పష్టంగా కనిపించబోతున్నాయి.అదే సమయంలో జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా కడపలో అయితే పదికి పది సీట్లు 2019 ఎన్నికల్లో వైసీపీ గెలుచుకుంది. కర్నూల్ లో ఒకనాడు క్లీన్ స్వీప్ చేసిన వైసీపీ ఇపుడు ఎన్నో ఇబ్బందులు పడుతూ కోలుకోలేని కష్టాలను ఎదుర్కొంటోంది. ఇంకా అలాగే చిత్తూరు జిల్లాలో కూడా వైసీపీ కంచుకోటలు దారుణంగా కూలిపోతున్నాయి.ఇక అనంతపురం జిల్లాలో అయితే పరిస్థితి పూర్తిగా మారిపోయి వైసీపీకి వ్యతిరేకంగా ఇంకా టీడీపీకి అనుకూలంగా కనిపిస్తోంది.వైసీపీకి రాయలసీమలో ఇంతటి దయనీయ పరిస్థితి వచ్చింది. వైసీపీని స్థాపించాక జగన్ మోహన్ రెడ్డికి కడప లోక్ సభలో అయిదున్నర లక్షల ఓట్ల భారీ మెజారిటీ కట్టబెట్టిన సీమ జిల్లాలు ఆయనకు 2014లో కూడా అండగా నిలిచిన ప్రాంతాలు అప్పట్లో 67 ఎమ్మెల్యే సీట్లలో అత్యధిక శాతం సీమ నుంచే ఇచ్చిన జిల్లాలు ఇపుడు జగన్ మోహన్ రెడ్డి వెనక ఎందుకు నిలబడలేదు అన్న ప్రశ్న తలెత్తుతోంది.దానికి కారణం ప్రతిపక్షంలో ఉన్నపుడు మెప్పించిన జగన్ మోహన్ రెడ్డి తీరా అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా అయిదేళ్ల పాలనలో మాత్రం మెప్పించలేక పోయారని అంటున్నారు. జగన్ అన్న మూడు అక్షరాల చూటూ తిరిగిన రాయలసీమటీడీపీ వైపు తిరిగి దాదాపు పుష్కరం కాలం తరువాత కొత్త రూపు సంతరించుకున్నట్లుగా కనిపిస్తోంది. జగన్ మోహన్ రెడ్డి ని వీడి సైకిలెక్కుతున్న ఈ జిల్లాలు వైసీపీ ఏలుబడిలో తాము ఏమీ అభివృద్ధి సాధించుకోలేకపోయామని భావించినట్లుగా తెలుస్తుంది.సీఎమ బిడ్డగా జగన్ నే ఎక్కువగా ఆదరించి ఓట్లూ సీట్లూ అప్పగించిన రాయలసీమకు గత అయిదేళ్ళలో న్యాయం జరగలేదు కాబట్టి టీడీపీపై మొగ్గు చూపారు.

# చంద్రబాబుకు బంపర్ ఆఫర్ ఇచ్చిన మోడీ.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 04:

భారతీయ జనతా పార్టీ 2014 వ సంవత్సరం జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో భారీ మొత్తంలో పార్లమెంటు స్థానాలను దక్కించుకొని దేశంలో అధికారం లోకి వచ్చిన విషయం మన అందరికీ తెలిసిందే .ఇక ఆ తర్వాత 2019 వ సంవత్సరంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి 2014 కంటే ఎక్కువ పార్లమెంట్ స్థానాలను సంపాదించుకొని మరో సారి దేశంలో ప్రభుత్వాన్ని నెలకొల్పింది.ఇకపోతే 2024 వ సంవత్సరరానికి గాను గత కొన్ని విడతలుగా దేశమంతటా పార్లమెంట్ ఎన్నికలు జరిగిన విషయం మన అందరికీ తెలిసిందే.ఆ ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు ఈ రోజు విడుదల అవుతున్నాయి. ఈ ఫలితాలు విడుదల కాకముందు అనేక సర్వే సంస్థలు , ఎగ్జిట్ పోల్స్ సంస్థలు ఈ సారి ఎన్డీఏ కూటమికి దాదాపు 380 సీట్లు ఈజీగా వస్తాయి. 400 పైకి సీట్లు వచ్చిన పెద్దగా ఆశ్చర్యం లేదు అని అంచనాలు కట్టాయి. దానితో జనాలు అంతా బీ జే పీ చాలా ఈజీగా ప్రభుత్వాన్ని నెలకొల్పుతుంది అని భావించారు. కానీ రిజల్ట్ డే రోజు సేన్ రివర్స్ అయ్యింది. ఎన్డీఏ కూటమికి 290 పార్లమెంట్ స్థానాల కంటే ఎక్కువ అవకాశం కనిపించడం లేదు. దానితో మోడీకి ప్రతి చాలా పార్టీల ఎంపీ సీట్లు ప్రధానంగా మారాయి. ఇకపోతే ఈ రోజు వచ్చిన ఫలితాలలో టిడిపి పార్టీకి భారీ మొత్తంలో ఎంపీ స్థానాలు రాబోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. దానితో మోడీ , చంద్రబాబు కు ఒక బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఎన్డీఏ కూటమికి బాబు మద్దతు కచ్చితంగా అవసరం ఉండడంతో ఆయనను ఎన్డీఏ కన్వీనర్ గా నియమించబోతున్నట్లు , ఈ విషయాన్ని ప్రధాని , మోదీ అమీత్ షా , చంద్రబాబు కు ఫోన్ చేసి చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి.



# నంద్యాల పార్లమెంట్ నుండి విజయం సాధించిన తొలి మహిళ డా.బైరెడ్డి శబరి

-పార్లమెంట్ లో అడుగుపెట్టనున్న నంద్యాల తొలి మహిళ.
-చరిత్ర సృష్టించిన డా. బైరెడ్డి శబరి.
-1.17 లక్షల భారీ మెజారిటీతో డా. బైరెడ్డి శబరి నంద్యాల ఎంపి గా విజయం.
-శబరి గెలుపుతో ఆనందోత్సవం లో బైరెడ్డి అనుచరులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 04:**
భారతదేశ చిత్రపటంలో నంద్యాలకు ప్రత్యేక గుర్తింపు
దేశచరిత్రలోనే అత్యున్నత కీలక పదవులు అధిరోహించిన నంద్యాల ఎంపి లు
భారత రాష్ట్రపతిగా నీలం సంజీవరెడ్డి, భారత ప్రధానమంత్రిగా పీవీ నరసింహారావు లు
భారత రాజ్యాంగంలోనే కీలక పదవులైన రాష్ట్రపతి, ప్రధానమంత్రి పదవులకు పంపి దేశంలోనే ఏకైక లోక్ సభ నియోజకవర్గంగా నంద్యాలకు ప్రత్యేక గుర్తింపు.
నంద్యాల నుంచి తొలిమహిళా ఎంపిగా లోక్ సభలో అడుగుపెట్టి చరిత్ర సృష్టించబోతున్న డా. బైరెడ్డి శబరి
1952 వ సంవత్సరంలో నంద్యాల లోక్ సభ నియోజకవర్గం ఏర్పడింది, తదనంతరం కూడా నంద్యాల లోక్ సభ నియోజకవర్గంలో అనేక మార్పులు జరిగాయి.
స్వాతంత్ర్యం అనంతరం 1952 లో జరిగిన ఎన్నికల్లో మొదటి పార్లమెంట్ సభ్యులుగా స్వతంత్ర అభ్యర్థి రాయసం శేషగిరిరావు కాంగ్రెస్ అభ్యర్థి సూడా రామిరెడ్డిపై విజయం సాధించారు.
అనంతరం పలు కారణాలవల్ల నంద్యాల లోక్ సభ నియోజకవర్గం రద్దయ్యింది.
నంద్యాల లోక్ సభ నియోజకవర్గంలోని ప్రాంతాలను కర్నూలు, మార్కాపురం నియోజకవర్గాలలో విలీనం చేశారు. దీంతో జిల్లాలో కర్నూలు, ఆదోని, నంద్యాల, మార్కాపురం లోక్ సభ నియోజకవర్గాలుగా ఏర్పాటు అయ్యాయి.
1957 లో ఎన్నికలు జరిగాయి. ఆదోని నుంచి పెండెకంటి వెంకటసుబ్బయ్య, కర్నూలు నుంచి ఉస్మాన్ అలీఖాన్, మార్కాపురం నుంచి సి. బాలిరెడ్డిలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా విజయం సాధించారు.
మళ్ళీ 1962 లో జరిగిన ఎన్నికల్లో కర్నూలు నుంచి యశోదారెడ్డి, ఆదోని నుంచి పెండెకంటి వెంకటసుబ్బయ్యలు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నిక కాగా మార్కాపురం నుండి జి. ఎల్లమంధారెడ్డి కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు.
1967 వ సంవత్సరం ఎన్నికలు జరిగే నాటికీ తిరిగి నంద్యాల ప్రత్యేక పార్లమెంట్ నియోజకవర్గంగా అవతరించింది. ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గాన్ని కలిపి నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు.
1977 వ సంవత్సరంలో నీలం సంజీవరెడ్డి జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ నుండి ఆ పార్టీకి ఎంపికైన ఏకైక అభ్యర్థిగా పార్లమెంట్ లో నీలం సంజీవరెడ్డి అడుగుపెట్టారు.
ఆ తర్వాత నీలం సంజీవరెడ్డి భారత రాష్ట్రపతిగా కూడా ఎన్నుకోబడి ఆ పదవికే వన్నె తెచ్చారు.
పెండెకంటి వెంకటసుబ్బయ్య 5 సార్లు నంద్యాల లోక్ సభ నుండి విజయం సాధించి సిల్వర్ జూబ్లీ పార్లమెంటరియన్ గా గుర్తింపు పొందారు, అలాగే కేంద్ర మంత్రిగా, కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాలకు గవర్నర్ గా, ఎన్నో ఉన్నత పదవులు చేపట్టారు.
1991 లో జరిగిన ఎన్నికల ప్రచారంలో అప్పటి మాజీ ప్రధానమంత్రి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజీవ్ గాంధీ హత్యకు గురయ్యారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ లో మెజారిటీ రావడంతో పీవీ నరసింహారవును కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రిగా చేసింది.
అప్పటి నంద్యాల చిట్టింగ్ ఎంపి గంగుల ప్రతాప్ రెడ్డి తన ఎంపి పదవికి రాజీనామా చేసి నంద్యాల లోక్ సభ నుంచి పీవీ నరసింహారావును పోటీకి ఆహ్వానించారు.
1991 లో నంద్యాల లోక్ సభకు ఉప ఎన్నిక జరిగింది. తెలుగువారు ప్రధాని హెూదాలో పీవీ పోటీ చేస్తుండడంతో టీడీపీ అధినేత, అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు టీడీపీ నుంచి పీవీ పై పోటీ పెట్టలేదు. బిజెపి మాత్రం పీవీ పై పోటీ పెట్టింది. ఆ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బంగారు లక్ష్మణ్ పై 580085 లక్షల భారీ మెజారిటీ సాధించి దేశంలోనే రికార్డ్ సాధించి, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ నమోదు చేసి పీవీ నరసింహారావు నంద్యాల ఎంపి గా విజయం సాధించారు.
తిరిగి 1996లో జరిగిన ఎన్నికలలో పీవీ నరసింహారావు పోటీ చేసి విజయం సాధించినప్పటికీ నంద్యాల ఎంపిగా రాజీనామా చేశారు.
పునర్విభజనకు ముందు నంద్యాల ఎంపి సెగ్మెంట్ లో కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, పాణ్యం, నందికొట్కూరు, నంద్యాల, ఆత్మకూరు, గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, పునర్విభజన తర్వాత నంద్యాలఎంపి పరిధిలో ఆళ్లగడ్డ, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, నంద్యాల, బనగానపల్లె, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి.
1952 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సూరా రామిరెడ్డి పై స్వతంత్ర అభ్యర్థి రాయసం శేషగిరిరావు 6604 వేల మెజారిటీతో గెలుపొందారు.
1957 (ఆదోని ) బి ఎస్ పి అభ్యర్థి వై జి గౌడ్ పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి. వెంకటసుబ్బయ్య విజయం సాధించారు.
1957 ( మార్కాపురం ) కాంగ్రెస్ అభ్యర్థి సి. బాలిరెడ్డి గెలుపొందారు.
1962 లో (ఆదోని ) ఇండిపెండెంట్ అభ్యర్థి శంకర్ రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థి పి. వెంకటసుబ్బయ్య గెలిచారు.
1962 లో ( మార్కాపురం ) కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి జి. యల్లమందారెడ్డి విజయం సాధించారు.
1967 లో ఇండిపెండెంట్ అభ్యర్థి ఎల్లారెడ్డి, సిపిఐ నుంచి స్వామిరెడ్డి, కాంగ్రెస్ నుంచి పి. వెంకటసుబ్బయ్య పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థి పి వెంకటసుబ్బయ్య గెలుపొందారు.
1971 లో కాంగ్రెస్ (ఎన్ ) అభ్యర్థి గా పోటీచేసిన అంకిరెడ్డిపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి. వెంకటసుబ్బయ్య గెలిచారు.
1977 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి. వెంకటసుబ్బయ్యపై జనతా పార్టీ అభ్యర్థి నీలం సంజీవరెడ్డి 33743 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.
1978 లో ఉప ఎన్నికల్లో జనతా పార్టీ అభ్యర్థి గోమాంగో పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి. వెంకటసుబ్బయ్య గెలుపొందారు.
1980 లో కాంగ్రెస్ ( యు ) పార్టీ అభ్యర్థి ఆసిప్పాషా పై కాంగ్రెస్ అభ్యర్థి పి. వెంకటసుబ్బయ్య 41000 వేల మెజారిటీతో గెలుపొందారు.
1984 లో కాంగ్రెస్ అభ్యర్థి పి. వెంకటసుబ్బయ్య పై టీడీపీ అభ్యర్థి మద్దూరు సుబ్బారెడ్డి 50265 ఓట్లతో విజయం సాధించారు.
1989 లో టీడీపీ అభ్యర్థి మద్దూరు సుబ్బారెడ్డి పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొజ్జా వెంకటరెడ్డి 56262 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు.
1991 లో బీజేపీ అభ్యర్థి గా ఎస్ పి వై రెడ్డి, టీడీపీ అభ్యర్థి గా చల్లా రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గంగుల ప్రతాప్ రెడ్డి లు పోటీ చేయగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగుల ప్రతాప్ రెడ్డి 188765 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.
1991 ఉప ఎన్నికల్లో కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి గా మండ్ల సుబ్బారెడ్డి, బీజేపీ అభ్యర్థి గా బంగారు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పీవీ నరసింహారావు పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థి పీవీ నరసింహారావు 580035 భారీ మెజారిటీతో విజయం సాధించారు.
1996 లో ఎన్టీఆర్ టీడీపీ అభ్యర్థి గా బైరెడ్డి శేషశయనారెడ్డి, టీడీపీ అభ్యర్థి గా భూమా నాగిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి గా పీవీ నరసింహారావు లు పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థి పీవీ నరసింహారావు 98530 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.
1996 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పీవీ రంగయ్యనాయుడుపై టీడీపీ అభ్యర్థి భూమా నాగిరెడ్డి 440142 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు.
1998 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగుల ప్రతాప్ రెడ్డి పై టీడీపీ అభ్యర్థి భూమా నాగిరెడ్డి 4650 ఓట్లతో గెలుపొందారు.
1999 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగుల ప్రతాప్ రెడ్డి పై టీడీపీ అభ్యర్థి భూమా నాగిరెడ్డి 72609 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.
2004 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా శోభా నాగిరెడ్డి పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్ పి వై రెడ్డి 111679 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.
2009 లో టీడీపీ అభ్యర్థి %చీవీణ% ఫరూక్ పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్ పి వై రెడ్డి 90847 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.
2014 లో టీడీపీ అభ్యర్థి %చీవీణ% ఫరూక్ పై వైస్సార్సీపీ అభ్యర్థి ఎస్ పి వై రెడ్డి 105766 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.
2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి మాండ్ర శివానందరెడ్డి పై వైస్సార్సీపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి 250119 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.
2024 ఎన్నికల్లో వైస్సార్సీపీ అభ్యర్థి గా పోచా బ్రహ్మానందరెడ్డి, టీడీపీ అభ్యర్థి గా డా. బైరెడ్డి శబరి పోటీ చేశారు.


# స్నేహితున్ని ఆదుకోలేకపోయిన పుష్ప..!

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 04:
నంద్యాలలో ఐకాన్ స్టార్ ఎన్నికల ప్రచారం చివరి రోజు సందడి చేసిన విషయం తెలిసిందే. తన స్నేహితుడు వైసీపీ నుంచి పోటీ చేశారు. శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డికి మద్దతుగా ఐకాన్ స్టార్ నంద్యాలకు వెళ్లారు.అయితే.. ఎన్నికల్లో స్నేహితుడికి మద్దతు తెలపడం కోసం వెళ్లిన అల్లు అర్జున్ ఆ తర్వాత కాస్త ఇబ్బంది కూడా పడ్డాడు. ఆయన నంద్యాలకు వెళ్లడంతో పెద్ద ఎత్తున అభిమానులు వచ్చారు. ఈ క్రమంలో పలువురి ఫిర్యాదుతో అల్లు అర్జున్‌పై కేసు కూడా నమోదు అయ్యింది.
ఇక తాజాగా అల్లు అర్జున్ మద్దతు తెలిపిన నంద్యాల వైసీపీ అభ్యర్థి శిల్ప రవిచంద్ర కిశోర్‌రెడ్డి ఓటమిని చూశారు. రవిచంద్రపై టీడీపీ అభ్యర్థి మహ్మద్ ఫరూక్ 11వేలకు పైగా ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. నంద్యాలలో శిల్ప రవిచంద్రకు మద్దుతగా అల్లు అర్జున్ వెళ్లినా ఫలితం లేకుండా పోయిందని పలువురు కామెంట్స్ చేస్తున్నారు. ఒక



వైపు పవన్ కల్యాణ్ వైసీపీ వ్యతిరేకంగా పోటీ చేసి.. ప్రభుత్వాన్ని నిలదీస్తుంటే.. అల్లు అర్జున్ వెళ్లి రవిచంద్రను కలవడాన్ని పలువురు జనసేన కార్యకర్తలు జీర్ణించుకోలేకపోయారు. దీన్ని తప్పుబట్టారు. కుటుంబానికి చెందిన జనసేన పార్టీకి మద్దతు ఇవ్వరా అంటూ నిలదీశారు. కాగా.. ఆ తర్వాత అల్లు అర్జున్ వివరణ ఇచ్చారు. స్నేహితుడు కాబట్టే వెళ్లానని చెప్పుకొచ్చారు. ఇక తాజాగా శిల్ప రవిచంద్రకిశోర్ ఓటమిని చూడటం చర్చనీయాంశం అయ్యింది.మరోవైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిఠాపురంలో భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. సమీప వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి వంగా గీతపై 70వేలకు పైగా మెజార్టీతో ఘన విజయం సాధించారు. దాంతో.. ఆయన తొలి సారి అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు. ఇక తాజాగా పవన్ కల్యాణ్ గెలుపుపైనా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్పందించారు. ఎక్స్ వేదిక శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టు పెట్టారు. పిఠాపురంలో ఘన విజయం సాధించిన పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయం ద్వారా సంవత్సరాల తరబడి ప్రజలకు సేవ చేయాలనే మీ కృషి, అంకితభావం, నిబద్ధత ఎప్పుడూ హృదయాన్ని హత్తుకునేవి అంటూ రాసుకొచ్చారు. ప్రజలకు సేవ చేయాలనే పవన్ కల్యాణ్ కొత్త ప్రయాణానికి శుభాకాంక్షలు అంటూ ఎక్స్ వేదికగా అల్లు అర్జున్ రాసుకొచ్చారు.

# టిటిడి చైర్మన్ పదవికి భూమన రాజీనామా.!



ఆంధ్ర ప్రగతి తిరుపతి జూన్ 04: తిరుమల తిరుపతి టీటీడీ ఛైర్మన్ పదవికి భూమన కరుణాకర రెడ్డి మంగళవారం సాయంత్రం రాజీనామా చేశారు. ఆయన గత ఆగస్టులోనే టీటీడీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు.తన రాజీనామాను ఆమోదించాలంటూ టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డికి లేఖ పంపించారు. ఏపీ లో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడడం అందులో వైసీపీ ఘోర పరాజయం పాలవ్వడం తో భూమన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.

# చాణిక్యుని వ్యూహంతో

## విజయం సాధించిన చంద్రబాబు..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 04: తెలుగుదేశం పార్టీ 2019 ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన సంగతి తెలిసిందే. 23 స్థానాలకే పరిమితమైంది. అనంతరం రాజకీయ పరిణామాల నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు టీడీపీకి గుడ్ బై చెప్పేసి వైసీపీ పంచన చేరిన సంగతి తెలిసిందే. అనంతరం జరిగిన స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో కనీసం పోటీ చేసేందుకు కూడా అభ్యర్థులు కరువైన పరిస్థితి నెలకొంది. అంతేకాదు రాజ్యసభలో కనీసం టీడీపీ ప్రాతినిధ్యం లేకుండా పోయినంత. టీడీపీలో పునరుజ్జీవం నింపేందుకు చంద్రబాబు నాయుడు ఏ కార్యక్రమం చేపట్టినా తొక్కిసలాటలు జరగడం ప్రజలు ప్రాణాలు కోల్పోవడం లాంటి అవాంతరాలు ఎదురయ్యేవి. ఆ తర్వాత నారా లోకేశ్ యువగళం పాదయాత్ర చేపట్టడంతో పార్టీకి మంచి మైలేజ్ వచ్చింది. స్కిల్ డవలప్‌మెంట్ స్కాం కేసులో చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం ఆ పార్టీకి ఎక్కడా లేని సానుభూతి వచ్చింది. టీడీపీ పరిస్థితి ఏమైపోతుందో అనుకునే సమయంలో పవన్ కల్యాణ్ వచ్చి మద్దతు పలకడంతో టీడీపీ బతికిబట్టకట్టగలిగింది. చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదలైన తర్వాత పవన్ కల్యాణ్‌తో కలిసి చేసిన రాజకీయం సక్సెస్ అయ్యింది. ఒకవైపు బీజేపీని పొత్తుకు ఒప్పించి ఎలాంటి విబేధాలు లేకుండా టికెట్ల సర్దుబాటు సైతం చేసుకున్నారు. ఇవన్నీ ఒక ఎత్తైతే కూటమికి అనుకూలంగా ఓటర్లను మలచుకోవడంలో ఈ పార్టీలన్నీ సక్సెస్ అయ్యాయి. దీంతో కూటమి విజయానికి బాటలు వేసినట్లు అయ్యింది. ఇలా కూటమి గెలుపునకు ప్రధానంగా ఐదు కారణాలు ఉన్నాయి. ఒకటి కూటమి ఏర్పాటు, చంద్రబాబు నాయుడు అరెస్ట్, యువగళం పాదయాత్ర, సూపర్ సిక్స్, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి కార్యక్రమాలు కూటమిని ప్రతిపక్షం నుంచి అధికార పీఠం గద్దెనెక్కించేలా చేశాయి.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

తెలుగుదేశం పార్టీకి అతిపెద్ద అస్త్రం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్. ఈ అస్త్రాన్ని కూడా ఎవరో ఇవ్వలేదు సాక్షాత్తు అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టుకెళ్లి చంద్రబాబు చేతులో పెట్టినట్లు పెట్టింది. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు జరిగితే మీ పొలాలు మీ చేతుల్లో ఉండవు అంటూ చంద్రబాబు అండ్ కో విపరీతంగా ప్రచారం చేశారు. మీ భూములకు సంబంధించి పత్రాలు జిరాక్స్ మాత్రమే ఉంటాయని ఒరిజినల్స్ మాత్రం జగన్ వద్ద ఉంటాయని ప్రజల్లోకి తీసుకెళ్లారు. అంతేకాదు పట్టాదారు పాస్ పుస్తకంపై రాజముద్ర ఉండాలే కానీ జగన్ ముద్ర ఏమిటని చంద్రబాబు అండ్ కో నిలదీశారు. వైసీపీ అధికారంలోకి వస్తే మీ భూములు మీ చేతుల్లో ఉండవు. జగన్ చేతుల్లోకి వెళ్లిపోతాయి. లోన్లు కూడా రావు అని ప్రజల్లోకి చంద్రబాబు నాయుడు తీసుకెళ్లారు. ఇది నిజమని నమ్మిన ప్రజలు చిన్న, సన్నకారు రైతుతు బాబోయ్ జగన్..బైబై జగన్ అంటూ ఓట్లు కూటమికి గుద్దిపడేశారు. కూటమిగా ఏర్పడి ఎన్నికల ప్రచారం చేస్తున్నప్పటికీ కూటమిలో ఏదో స్తబ్ధత నెలకొంది. ఎప్పుడైతే ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే అస్త్రం దొరికిందో ఇక ఆనాడే కూటమి గెలుపు దాదాపు ఖాయంగా మారింది.

ఈ ఎన్నికల్లో కూటమి గెలుపొందింది అంటే అందుకు కారణం కూటమి పార్టీలలోని ఏకాభిప్రాయం. టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు పవన్ కల్యాణ్ ఆ పార్టీకి మద్దతు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీతో కలిసి ఎన్నికలకు వెళ్తున్నాని తెగేసి చెప్పుకొచ్చారు. అప్పటికి కూడా బీజేపీ టీడీపీతో కలిసి వెళ్లేందుకు సిద్ధంగా లేదు. అయినప్పటికీ పవన్ కల్యాణ్ కూటమి బాధ్యతలను తమ భుజస్కందాలపై వేసుకుని కూటమి ఏర్పాటులో సక్సెస్ అయ్యారు. ఇలా నేడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నారన్నా..కూటమి అధికారంలోకి వచ్చింది అని చెప్పుకుంటున్నా అందుకు నిదర్శనం కూటమి ఏర్పాటుయే కారణం అనేది నగ్న సత్యం. కూటమి ఏర్పాటవ్వడంతోపాటు అటు టీడీపీ ఇటు జనసేన మరోవైపు బీజేపీ మూడు పార్టీలు కలిసి అడుగులు వేయడం... కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించడం, ప్రధాని నరేంద్రమోడీతో సత్సంబంధాలు కలిగి ఉండటంతో ప్రజలు కూటమికి జై కొట్టారనడంలో ఎలాంటి సందేహం లేదు.

చంద్రబాబు నాయుడు అరెస్ట్

స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో కుంభకోణం జరిగిందని వైసీపీ ఆరోపించింది. ఈ క్రమంలో కేసు నమోదు చేసిన సీఐడీ విచారణ చేపట్టింది. చివరకు చంద్రబాబు నాయుడును కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో టీడీపీ అనేక కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లింది. నిజం గెలవాలి అంటూ నారా భువనేశ్వరి సైతం రోడ్డెక్కిన పరిస్థితి. ఈ కాలంలో 15ఏళ్లు సీఎంగా చంద్రబాబు నాయుడు ఏం చేశారో అనేది బయటపడింది. ప్రతీ ఒక్కరూ చంద్రబాబు అనుభవాన్ని.. సైబరాబాద్ నిర్మాణం, ఐటీ డవలప్‌మెంట్ అభివృద్ధికి చంద్రబాబు నాయుడే కారణమనే వాస్తవాలు ప్రజలకు స్పష్టంగా కనిపించాయి. దీంతో యువత బ్రింగ్ బాబు బ్యాక్ అంటూ టీడీపీకి ఆకర్షితులు అయ్యారు. ఇది కూటమి గెలుపులో ఒక మేజర్ ఇన్సిడెంట్‌గా చెప్పుకోవచ్చు.

యువగళం పాదయాత్ర

నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర టీడీపీ యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. 27 జనవరి 2023న నారా లోకేశ్ తన తండ్రి సొంత నియోజకవర్గం అయిన కుప్పం నుంచి ఈ పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్రలో పాల్గొనేందుకు వచ్చిన నందమూరి తారకరత్న కన్నుమూసిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మొక్కవోని దీక్షతో యువగళం నిర్వహించారు. ఈ యువగళం పాదయాత్రకు సైతం ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయి. అవాంతరాలు ఎదురయ్యాయి. రాళ్ల దాడులు జరిగాయి. అయినప్పటికీ లోకేశ్ ఏమాత్రం వెనకడుగు వేయకుండా యువతతో మమేకం అవుతూ ముందుకు వెళ్లారు. ఈ ఉత్సాహమే పట్టభద్రల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపునకు కలిసి వచ్చిందనే చెప్పాలి.

సూపర్ సిక్స్ స్కీంలు

ఇకపోతే సూపర్ సిక్స్ స్కీంలు కూటమికి బాగా కలిసి వచ్చాయి. ప్రతీ టీడీపీ కార్యకర్త, జనసేన కార్యకర్తలు ఈ సూపర్ సిక్స్ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సక్సెస్ అయ్యారు. ముఖ్యంగా మహిళలు కూటమికి అట్రాక్ట్ అయ్యారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ పేరుతో ఆరు హామీలు ప్రజలను ఎంతగానో ఆకర్షించాయి. ముఖ్యంగా మహిళలను ఆకట్టుకున్నాయి.

# ఈ విజయం కక్షసాధింపు కోసం కాదు : పవన్ కల్యాణ్

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 04:



"ఈ విజయం వైసీపీని ఇబ్బంది పెట్టడానికి కాదు, ఐదు కోట్ల మంది భవిష్యత్తుకు పునాది వేయడానికి" అని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ అన్నారు.మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు." ఇది ఎంతో చారిత్రాత్మక రోజు. ఇకపై ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలి.ఈ విజయం కక్షసాధింపుల కోసం కాదు.ఏపీ విభజన జరిగినప్పటి నుంచి ఉన్న చీకటి రోజులు అయిపోయాయి.భవిష్యత్తు తరాల భవితను భుజాలపై వేసుకుని, బాధ్యతతో నడిచే ప్రభుత్వం రాష్ట్రంలో ఉంటుంది.ఏం మాట్లాడాలో తెలియడం లేదు నాకు. జీవితంలో ఇప్పటి వరకూ నాకు విజయం తెలీదు.సినిమాల్లో ఉన్నప్పుడు తొలిప్రేమ అనే విజయం చూశా. ఆ తర్వాత నాకు ఏ ఒక్క సినిమా కూడా విజయం సాధించిందని కానీ, డబ్బులు వచ్చాయో రాలేదో కూడా తెలీదు.ఇప్పటి వరకూ మాటలు పడడమే. కానీ, మీ గుండెల్లో ఇంత స్థానం సాధించా.భారతదేశంలో వందకు వంద శాతం సీట్లు కొట్టామంటే అది జనసేనే.మార్పు కావాలి, పాలన మారాలి. కోట్లాది మంది ఆకాంక్ష ఈ తీర్పు.మనం చాలా జాగ్రత్తగా ఉండాల్సిన సమయం. కక్ష సాధింపుల సమయం కాదు.అన్నదాతలకు అండగా ఉండాల్సిన సమయం, ఆడబిడ్డలకు రక్షణగా నిలబడాల్సిన సమయం.ఉద్యోగుల కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం స్థానంలో దానికి సరిసమానంగా ఉండే పెన్షన్ స్కీం తీసుకొస్తామని మాటిచ్చాం. ఏడాదిలోపు చేయిస్తాం.మెగా డీఎస్సీ బాధ్యత తీసుకుంటాం.

యువత అల్లాడిపోతున్నారు, ప్రజలు నాకు చాలా పెద్ద బాధ్యత ఇచ్చారు.పోటీ చేసింది 21 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాలు. అన్నీ గెలిచాం.కానీ, 175 సీట్లు మనమే గెలిస్తే ఎంత బాధ్యత ఉంటుందో అంత బాధ్యతతో పనిచేస్తాం.రోడ్లు వేయలేదు, గుంతలు పడిపోయాయి. అవన్నీ బాగవుతాయి. శాంతిభద్రతలు బలంగా ఉంటాయి. మీకు మాటిస్తున్నా.అధికారులు వారి పని వారు చేసుకునేలా రాజకీయ ప్రభావం లేకుండా చూస్తాం.నేను డబ్బు కోసం, పదవి కోసం రాజకీయాల్లోకి రాలేదు. కులం లేదు, మతం లేదు, కానీ నన్నెవరూ పట్టించుకోవడం లేదని బాధపడే వారి భుజం కాయడానికి వచ్చాను నేను.2019లో ఓడిపోయాను. అప్పుడు నా మానసిక స్థితి ఎలా ఉందో ఈ రోజు కూడా అంతే ఉన్నాను. అంతే ధైర్యంగా ఉన్నా. గెలుపు నాకు బాధ్యత ఇచ్చింది కానీ, అహంకారం కాదు.

అందరూ నాకు శుభాకాంక్షలు చెబుతుంటే నాకు భయమేసింది. ఎందుకంటే, ఇల్లు అలకగానే పండగ కాదు. చాలా చాలా బాధ్యతతో కూడుకున్నది.

భీమవరం, గాజువాకలో ఓడిపోయిన రోజున నన్ను నమ్ముకున్న కొద్దిమందే నాతో ఉన్నారు. అయినా, నేను భయపడలేదు. ఓటమి నాకు ధైర్యాన్నిచ్చింది.తిరుపతిలో యోగా నేర్చుకునేప్పుడు ఒకటి చదువుకున్నా. ధర్మోరక్షతి రక్షిత: అని. ఆ ధర్మమే గెలిపించింది.పిఠాపురం ప్రజలందరికీ, యువతకు, కదంతొక్కిన జనసేన యువకులకు, నాయకులకు, తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేస్తున్నా.

మీరు పవన్ కల్యాణ్‌ను మాత్రమే గెలిపించలేదు, ఐదు కోట్ల మంది ఆకాంక్షలను గెలిపించారు.ఇది చిన్నపాటి విజయం కాదు, ఆకాశమంత విజయాన్ని ఇచ్చారు. ఇది గుండెల్లో పెట్టుకుంటాం. నిర్మాణాత్మకంగా పనిచేస్తాం. మీ ఇంట్లో ఒక్కడిగా ఉంటా." అన్నారు జనసేనాని.

# శిశుపాలుని వలె జగన్

## ఓటమికి వంద కారణాలు..!

పగ ప్రతీకారాలు, కేసులు, జైలు.. జగన్ పరిపాలనలో ఇవే కనిపించాయ్. ఇవే భారీగా దెబ్బతీశాయ్ కూడా ! జగన్ తీరు ఇలా ఉంటే.. వైసీపీ మంత్రులు, నేతలు.. కబ్జాలతో వణికించేశారు. వీళ్ల ఆగడాలకు.. జనం వణికిపోయారు. ఓటుతో తమ పవర్ ఏంటో చూపించారు. జగన్ జోరు చూసి కిందిస్థాయిలో మంత్రులు ఎమ్మెల్యేలు చెలరేగిపోయారు. ఉత్తరాంధ్ర ఇంచార్జిగా వెళ్లిన ఎంపీ విజయసాయిరెడ్డి.. ఆ మూడు జిల్లాలని వణికించేశారు. వ్యాపారాలు పెట్టారు.. కబ్జాలు చేశారు. రియల్ ఎస్టేట్ వాళ్లందరినీ తమ కంట్రోల్‌లో పెట్టుకున్నారు. తన్ని మరీ భూములు లాక్కున్నారు. విజయనగరంలో మజ్జి శ్రీనివాస్ అలియాస్ చిన్న శీనులాంటి వాళ్లు మరింత చెలరేగిపోయారు. విశాఖలో ఎంవీవీ%ొ% తన రియల్ ఎస్టేట్ సామ్రాజ్యాన్ని విస్తరించే పనిలో భాగంగా అడ్డగోలు కబ్జాలు చేసి పడేశారు. మిగిలిన ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు గనుల మీద పడ్డారు.పెద్దిరెడ్డి, సజ్జలతో పాటు కనీసం 60, 70 మంది ఎమ్మెల్యేలు%ొ% మైనింగ్‌పైనే ఆదాయాన్ని సమకూర్చుకున్నారు. అన్ని తెలిసి కూడా ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. అదే పార్టీని దెబ్బతీసింది. ఇక జనాలకు, లీడర్లకు జగన్ అందుబాటులో లేకపోవడం కూడా వైసీపీని వీక్ చేసింది. ఎన్నికల సమయంలో బస్సుయాత్ర సంగతి పక్కనపెడితే.. జనాలను జగన్ కలిసిందే లేదు. ఐదేళ్లలో జగన్ ఒక్క ప్రెస్‌మీట్ పెట్టలేదు. అభివృద్ధి పథకాలు అమలు చేసేటప్పుడు, సంక్షేమ పథకాలు ప్రారంభించేటప్పుడు%ొ% బటన్ నొక్కడం, స్పీచ్ ఇవ్వడం%ొ% చివరలో చంద్రబాబు, పవన్‌ని తిట్టడం%ొ% జగన్ చేసింది ఇదే ! ఇక లిక్కర్ పేరుతో చేసిన దోపిడీ.. వైసీపీ ఓటమికి మరో కారణంగా మారింది.

ఏపీలో మద్యం అమ్మకాలను కంట్రోల్‌లో పెట్టుకున్న జగన్.. దేశంలో దొరికే బ్రాండ్లు రాష్ట్రంలోకి రాకుండా.. సొంత బ్రాండ్లు క్రియేట్ చేశారు. బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్%ొ% ఇలాంటి పిచ్చి పేర్లతో లిక్కర్ బ్రాండ్లను సృష్టించి.. ఏపీకే పరిమితం చేసి.. అధిక రేట్లకి లిక్కర్ అమ్ముకున్నారు. సొంత లిక్కర్ పాలసీతో.. జగన్, ఆయన చుట్టూ ఉన్న కొందరు మాత్రమే వేల కోట్ల రూపాయలు సంపాదించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయ్. లిక్కర్ రాష్ట్రంలో చాలామందిని ప్రభావితం చేస్తుంది. చేసింది కూడా ! ఫలితాల్లో కనిపించింది అదే. ఇసుక వైసీపీ క్రియేట్ చేసిన ఇసుక కొరత.. పార్టీని నామరూపాల్లేకుండా చేసింది. లిక్కర్ తర్వాత జగన్ సమకూర్చుకున్న ఆదాయ వనరు ఇసుక. రాష్ట్రంలోని ఇసుకను ప్రైవేట్ సంస్థకు లీజ్‌కు ఇచ్చేశాడరు. ఎమ్మెల్యేలు కానీ ఎంపీలు గానీ.. నాయకులు ఎవరు అటు చూడకూడదని ఆదేశించారు. ఆ ప్రైవేట్ సంస్థ ఇసుక తవ్వుకుంటది%ొ% దానికి ఎంత చెల్లించాలో అంత ప్రభుత్వానికి చెల్లిస్తుంది.

దీంతో రాష్ట్రంలో ఇసుక కరువు వచ్చేసింది. ఇసుక రేటును ప్రైవేట్ సంస్థ రేటు నిర్ణయించింది. చాలా నిర్మాణాలు ఇసుక లేక నిలిచిపోయాయి. చివరికి అధిక రేటు ఇచ్చి కొనుక్కోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇసుక కారణంగా జగన్ ఆర్థికంగా బలపడి వచ్చేమో కానీ%ొ% సామాన్యులు మాత్రం ఇసుక దెబ్బతో విలవిల్లాడిపోయారు. ఓటుతో తమ పవర్ ఏంటో చూపించారు.

ఇక సంక్షేమమే గెలిపిస్తుందని.. అభివృద్ధిని వదిలేసిన జగన్.. రోడ్ల గురించి అసలు పట్టించుకోలేదు. ఇది కూడా వైసీపీ ఓటమికి ఇంకో కారణంగా మారాయ్. ఏపీ రోడ్ల గురించి చర్చ



జరగని రాష్ట్రం లేదు. ఏపీలో నేషనల్ హైవే మినహాయించి%ొ% మిగిలిన రోడ్లన్నీ దారుణంగా ఉన్నాయ్. చంద్రబాబు హయాంలో వేసిన సిమెంట్ రోడ్లు మినహా మిగతా రోడ్ల పరిస్థితి చెప్పలేం. డబ్బులనీ సంక్షేమ పథకాలకే పోవడంతో.. రోడ్లను పూర్తిగా వదిలేసింది జగన్ సర్కార్. ముందుగా 3 నుంచి 4వేల కోట్లు ఖర్చు చేసి.. రోడ్లు బాగు చేయించి ఉంటే బాగుండేది.. ఐతే అది కూడా చేయలేకపోయారు. జనం ఏం మాట్లాడుకుంటున్నారో జగన్‌కి తెలియకపోవడమే%ొ% వైసీపీకి ఈ పరిస్థితికి రావడానికి ప్రధాన కారణంగా మారింది.

ఇక బాబాయ్ కేసుతో రోడ్డుపడ్డ జగన్.. ఎన్నికల్లో తీవ్ర నష్టం ఎదుర్కొన్నారు. టీడీపీ సోషల్ మీడియా%ొ% వివేకా హత్యను ఒకటికి పదింతలు చేసింది. మరో సోదరి సునీతా రెడ్డి%ొ% జగన్, అవినాష్‌కు వ్యతిరేకంగా కోర్టులో పోరాడుతోంది. దీంతో ఇంటిగుట్టు రచ్చకెక్కింది. వివేకా హత్యకు కారణాలేంటి.. హత్య వెనక ఎవరున్నారన్నది తేలకపోయినా.. కేసు ప్రభావం మాత్రం కచ్చితంగా జగన్ గెలుపోటములపై పడింది. జగన్ ఓటమికి మరో ప్రధాన కారణం.. అభివృద్ధికి ఆమడదూరంలో ఏపీ ఉండడం. విజిబుల్ అభివృద్ధి.. ఐదేళ్లలో ఏపీలో కనిపించలేదు. డబ్బులు మొత్తం సంక్షేమ పథకాలకే పెట్టడంతో.. ఖజానాలో రూపాయి మిగల్లేదు. కాంట్రాక్టులకు డబ్బులిచ్చే పరిస్థితి లేదు.

కొత్తగా విద్యాసంస్థలు పెట్టినట్టుగా కానీ.. పరిశ్రమలు పెట్టినట్టుగా కానీ.. ఎక్కడ కనిపించదు. రామాయంపేట పోర్టు, అధాని డేటా సెంటర్‌తో పాటు మరికొన్ని ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నా.. ఏ రకంగానూ ఉపయోగపడలేదు. మరో ప్రధాన కారణం.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోలేకపోవడం. అదానీకి అడ్డగోలుగా ప్రాజెక్టులు కట్టబెట్టింది. రోడ్లు లేవు, వంతెనలు లేవు, పరిశ్రమలు లేవు, విద్యాసంస్థలు లేవు. దీంతో ఏపీలో అభివృద్ధి జరగలేదనేది జనంలోకి బాగా వెళ్లిపోయింది. అదే ఇప్పుడు ఓటమికి కారణం అయింది. అమరావతిని తొక్కేయడం, జనాలను కులాలుగా విడగొట్టడం.. జగన్‌ను బాగా దెబ్బతీసింది. ఏపీ అసెంబ్లీలో అమరావతిని రాష్ట్ర రాజధానిగా ఆమోదించిన జగన్%ొ% అధికారంలోకి వచ్చాక అమరావతిని ఇనుప పాదంతో తొక్కేశారు.

ఏపీకి మూడు రాజధానులు అంటూ ప్రకటించారు. కోర్టు వ్యతిరేకించినా%ొ% కేంద్రం వ్యతిరేకించినా%ొ% జనం ఒప్పుకోకపోయినా.. విశాఖే రాజధాని అంటూ%ొ% ఒక సామాజికవర్గాన్ని టార్గెట్‌గా చేసుకొని అమరావతిని భ్రష్టు పట్టించారు. మరోవైపు విశాఖను వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఆగం చేశారు. ఇదంతా జనంలో జగన్ మీద, వైసీపీ మీద.. తీవ్ర వ్యతిరేకతను క్రియేట్ చేసింది. రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయామనే ఆవేదనలోక జనాల్లోకి తీసుకెళ్లారు జగన్. ముఖ్యంగా యువత ఇది భారీగా దెబ్బతీసింది. జగన్ మీద కసి పెంచుకునేలా చేసింది. ఇక గెలుపు కోసం జనాలను.. కులాలు, వర్గాలుగా విడగొట్టేయడం జగన్ చేసిన మరో దుర్మార్గపు పని. నా ఎస్సీలు , నా బీసీలు, నా ఎస్టీలు%ొ% అంటూ జనాన్ని కులాల వారీగా డివైడ్ చేశారు. పేదల ప్రతినిధిగా%ొ% సంపన్న వర్గాల నుంచి పేదలను కాపాడే విప్లవకారుడిగా తనను తాను చెప్పుకోవడం, పఠించడం జగన్ చేసిన మరో భయంకరమైన తప్పు.

వైసీపీ ఓటమికి మరో ప్రధానమైన, కీలకమైన కారణం.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్. పోలింగ్‌కి సరిగ్గా 15రోజుల ముందు.. టీడీపీ సోషల్ మీడియా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై లేపిన గబ్బు.. జగన్‌ని ముంచేసింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా జనాల భూముల్ని జగన్ లాక్కుంటాడని.. వాటిని తనఖా పెట్టుకుని డబ్బులు తెచ్చుకుంటాడని.. మీ భూములపై మీకు హక్కు లేకుండా పోయిందని.. ఇలా రకరకాలుగా సోషల్ మీడియాలోనూ, టీడీపీ మీడియాలోనూ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై అల్లరి చేశారు. దీన్ని జనం బాగా నమ్మారు. వీటితో తో పాటు రైతు పాస్ పుస్తకాలపై జగన్ తన ఫోటో వేయించుకోవడం, అలాగే భూ సర్వే చేసి పాతిన రాళ్లపై కూడా ఫోటోలు ఎంచుకోవడంతో ఈ భూములన్నీ జగన్ లాక్కుంటాడని.. జనాన్ని బాగా నమ్మించగలిగింది టీడీపీ. కూటమి ఆరోపణలని జగన్ సమర్థంగా ఖండించలేక పోయారు. ఇక మేనిఫెస్టో మరో సెల్ఫ్‌గోల్ కొట్టుకున్నారు జగన్. పెద్ద ఆకర్షణ ఉన్న ప్రకటనలేవీ మేనిఫెస్టోలో కనిపించలేదు. ఇలా జగన్ చేసిన ఒక్కో తప్పు.. మహా తప్పుగా మారి.. ఇప్పుడు వైసీపీ ఓటమికి కారణంగా మిగిలిపోయాయ్.